

విద్యార్థులకు స్వర్ణాంధ్ర విజన్ పోటీలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కలెక్టర్ ఆదేశానుసారం స్వర్ణాంధ్ర-2047 విజన్ అనే అంశంపై రాజమహేంద్రవరం అర్బన్ మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించినట్టు అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, దిలీప్ కుమార్ తెలిపారు. మండల స్థాయి నుండి ముగ్గురు విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు డిఐ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని సుష్మ సాయి, వక్తృత్వ పోటీలో ప్రతిభా ఎడ్యుకేర్ పాఠశాలకు సంబంధించిన పదవ తరగతి విద్యార్థిని కె.విన్‌స్లెట్, డిబేట్‌లో ప్రతిభ ఎడ్యుకేర్ 9వ తరగతి విద్యార్థులు జె.ఉజ్వల్, డి.యశ్వంత్ విజేతలుగా నిలిచారని దిలీప్ కుమార్ తెలిపారు. హెచ్‌ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం, పుష్పాల బాపిరాజు పాల్గొన్నారు.

ఆశావహుల్లో నిస్తేజం..!

- కొందరికే దక్కిన నామినేటెడ్ అవకాశం
- మరెందరికో తప్పని నిరీక్షణ

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నామినేటెడ్ పదవుల భర్తీకోసం ఆశావహులు ఎదురు చూస్తున్న నేపథ్యంలో రెండు రోజుల క్రితం ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 99 మందితో తొలి నామినేటెడ్ పదవుల లిస్ట్‌ను ప్రకటించింది. ఇందులో బీసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు పెద్దపీట వేసినట్లుగా ప్రకటించారు. దీనిలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన జనసేన నేత తోట మెహర్ సీతారామ సుధీర్‌ను నియమించారు. ఉమ్మడి జిల్లా నుంచి 7 కార్పొరేషన్లలో 14 మందికి తొలి జాబితాలో అవకాశం కల్పించారు. పౌరసరఫరాల సంస్థలో డైరెక్టర్లుగా పెద్దాపురానికి చెందిన బిజెపి నాయకురాలు తుమ్మల పద్మజ, ముమ్మిడివరానికి చెందిన టిడిపి నాయకులు మోకా ఆనందసాగర్, కాకినాడ సిటీకి చెందిన కడలి ఈశ్వరికి, పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా రాజమహేంద్రవరం నగరానికి చెందిన ఎం.శివసత్యప్రసాద్, హరి కిషోర్, పిఠాపురం జనసేనకి చెందిన సూరిశెట్టి నాగకృష్ణకు, బేతా సత్యనారాయణ, ఎపి అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో రాజమహేంద్రవరం నగరానికి చెందిన టిడిపి నాయకుడు యర్రా వేణుగోపాల్ రెడ్డికి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో రాజమహేంద్రవరం నగరానికి చెందిన టిడిపి నాయకుడు వాసిరెడ్డి రాంబాబు, జనసేనకు చెందిన గంటా స్వరూప దేవికి, ఎపి మార్క్ ఫెడ్లో డైరెక్టర్‌గా రాజోలుకు చెందిన జనసేన నేత గుండుబోగుల నరసింహారావుకు, స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమలాపురం టిడిపి నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరికి, రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ సభ్యులుగా ముమ్మిడివరానికి చెందిన టిడిపి ం నాయకుడు నాగిడి నాగేశ్వరరావులకు అవకాశం దక్కింది.

ఆశావహులకు నిరాశే

ఎప్పటి నుంచో పదవులను ఆశిస్తున్న ఆశావహులకు మొదటి జాబితాలో అవకాశం దక్కకపోవడంతో పలువురు నిరాశ చెందారు. ప్రధానంగా గడచిన ఎన్నికల్లో టికెట్ ఆశించి సర్దుబాటు వలన త్యాగం చేసిన వారికి నిరాశ తప్పలేదు. వాస్తవానికి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొందరు మంతనాలు ప్రారంభించారు.

జిల్లాకు చెందిన ఎంఎల్‌ఎలు, మంత్రులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు. మాజీ ఎంఎల్‌ఎలు, మంత్రులు, సీనియర్ నాయకులు నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నించారు. అయితే మొదటి విడతలో కీలక కార్పొరేషన్ల పదవులను ప్రకటించినా పలువురికి అవకాశం రాలేదు. ఇందులో టిడిపి జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మెట్ట ప్రాంతానికి చెందిన జ్యోతుల నవీన్ కాకినాడ ఎంపీ సీటుని ఆశించారు. కానీ పొత్తులో భాగంగా జనసేనకు కేటా యించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఎదురు చూసినా ఆయనకు నిరాశ తప్పలేదు. అయితే ఆయనకు డిసిసిబి ఛైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం కోసం శ్రమించిన మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ మొదటి నుంచీ కీలక పదవి ఆశిస్తున్నారు. ఎంఎల్‌సి పదవి ఇస్తామని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదు. అయితే ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అయినా దక్కుతుందని ఎదురు చూసినా ఈసారీ నిరాశ తప్పలేదు. అలాగే ఇదే నియోజకవర్గ నుంచి టిడిపి సీనియర్ నేత అల్లుమల్లు విజయకుమార్, జనసేన సీనియర్ నాయకుడు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు నామినేటెడ్ పదవులను ఆశించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి టిడిపి సీనియర్ నాయకుడు పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి దంపతులు, టిడిపి సీనియర్ నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు కూడా పదవిని ఆశించి నిరాశ చెందారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి ముత్తా గోపాలకృష్ణ మంత్రిగా పని చేశారు. ఆయన కుమారుడు ముత్తా శశిధర్ జనసేన సీనియర్ నాయకునిగా పని చేస్తున్నారు. ఆయన కూడా కీలక నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రముఖ కాంట్రాక్టర్ జి.చంద్రమౌళి, టిడిపి మాజీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, బాలాజీ, పెద్దాపురం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు కత్తిపూడి బాబీలు పదవులు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం నగరానికి చెందిన టిడిపి సీనియర్ నేత గన్ని కృష్ణ, జనసేన నాయకుడు అనుశ్రీ సత్యనారాయణ, నిడదవోలు నియోజకవర్గం నుంచి మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శ్రీనివాసనాయుడు, కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి కెఎస్.జవహర్, రాజానగరం నియోజకవర్గం నుంచి సీనియర్ టిడిపి నేత ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం నియోజకవర్గం నుంచి జెడ్‌పి మాజీ ఛైర్మన్ టిడిపి నేత నామినేటెడ్ పదవులను ఆశించి భంగపడ్డారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, పి.గన్నవరం నియోజవర్గం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు సిరిగినీడి వెంకటేశ్వరరావు, రాజోలు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, రాపాక రమేష్, రామచంద్రాపురం నుంచి ఆర్‌టిసి మాజీ రీజినల్ ఛైర్మన్‌గా పనిచేసిన టిడిపి నేత పితాని బాలకృష్ణ, జనసేన నుంచి కె.చంద్రశేఖర్, కొత్తపేట నియోజకవర్గంలో జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాసరావు, మండపేట జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ లీలాకృష్ణ తదితరులు పోస్టులను ఆశించినా ఈ సారి నిరాశ తప్పలేదు. అయితే ప్రస్తుతం వివిధ కార్పొరేషన్ల పదవులను మాత్రమే ప్రకటించిన నేపథ్యంలో ఇంకా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఆలయ కమిటీలు, కుడా, రుడా ఛైర్మన్లు, డైరెక్టర్లు, టిటిడి ట్రస్టు బోర్డు సభ్యులు, జిల్లా గ్రంథాలయాల సంస్థల ఛైర్మన్లు, డిసిసిబి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ పాద శ్రీవల్లభ గుడి, శ్రీ సంస్థాన సత్రం ఇలా పలు పదవులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ సారైనా అవకాశం దక్కించుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు.

దుళ్ల పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, నిర్మాణంలో ఉన్న భవనాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంలో ఎటువంటి రాజీ లేకుండా, రుచికరమైన ఆహారాన్ని అందించాలని, కోడిగుడ్డు వేయించి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సరఫరా చేస్తున్న బియ్యం బాగుండడం లేదని స్కీమ్ వర్కర్లు, అన్నం ముద్దలు ముద్దలుగా ఉండి, తినడానికి ఇబ్బందిగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఉన్న ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి, కూరగాయలు పండించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ క్లాసులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ చింతా శ్రీను, మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ మాస్టారు, సూరపురెడ్డి భరత్, దాతలు యన్నమని లక్ష్మీపతి, చిట్టూరి వెంకట చౌదరి, యన్నమని నర్సింహమూర్తి, కంటిపూడి శ్రీనివాస్, మెర్ల అయ్యప్ప, పాఠశాల హెచ్‌ఎం పి.సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

చిరుతపులి కదలికలను గుర్తించాలి

ప్రజాశక్తి-కడియం

కడియపులంక నర్సరీల్లో చిరుత పులి సంచరిస్తుందంటూ అటవీ శాఖ అధికారులు నిర్ధారించడంతో ఆ ప్రాంత నర్సరీ రైతులు, కూలీలు, స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్రముఖ నర్సరీ రైతు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ చిరుత పులి సమాచారంపై శుక్రవారం అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని 18 వందల నర్సరీల్లో ప్రత్యక్షంగానో పరోక్షంగానో 20 వేల మంది కూలీలు జీవనోపాధి పొందుతారని, చిరుత సంచారంతో మొక్కల ఎగుమతులు కూడా నిలిపోయాయని చెప్పారు. ఆధునిక పరిజ్ఞానంతో చిరుత పులి కదలికలు గుర్తించి పట్టుకోవాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అటవీశాఖ అధికారులు గత మూడు రోజులుగా శక్తివంచన లేకుండా చిరుతను పట్టుకోవడానికి కృషి చేస్తున్నామని, భారీ వర్షాల వల్ల కొద్ది ఆటంకం కలిగినా చిరుత ఆచూకీ కనుకొంటామని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో నర్సరీలలోకి కూలీలు వెళ్లవలసి వస్తే గుంపులుగా వెళ్లాలని, పని చేసే సమయంలో ఒకరు చుట్టుపక్కల ప్రాంతాలను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

అటవీ అధికారులతో మాట్లాడుతున్న మార్గాని

హామీలన్నీ నెరవేరుస్తాం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కూటమి పార్టీలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ, హామీనీ నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మలకపల్లి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ముప్పిడి మాట్లాడుతూ పేదవాడు కడుపునిండా భోజనం చేయాలని, రూ.ఐదు రూపాయలకే అన్నం అందించేందుకు వీలుగా అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, కూటమి నాయకులు మద్దిపాటి ప్రకాశం, బిసి నాయకులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-చాగల్లు

రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బేబీ లావణ్య, సింధు, కె.అన్నపూర్ణ ఎంపికైనట్టు పాఠశాల పీడీ జె,విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 21న దేవరపల్లి మండలం పల్లంట్లలో యు-17 ఫుట్ బాల్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీడీ జె.విజయలక్ష్మిని పాఠశాల హెచ్‌ఎం పి.వీర్రాజు, ఎస్‌ఎంఎస్ ఛైర్మన్ కె.గోపాలకృష్ణ అభినందించారు.

'ఇది మంచి ప్రభుత్వం'కు మంచి స్పందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఇటీవల తమ ప్రభుత్వం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం బహిరంగ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని రాజమండ్రి సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ నెల 21 నుండి 26వ తేది వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సిటీలో 8 బహిరంగ సభలు నిర్వహించామని సుమారు 25 వేల మంది హాజరైనట్లు తెలిపారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, సంక్షేమానికి తూట్లు పొడిచిన వైసిపి పాలనపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. 100 రోజుల్లో పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, చెత్తపై పన్ను రద్దు చేశామన్నారు. ప్రజల సమస్యలు విని అవగాహన చేసుకున్నాని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెవెళుతున్నామన్నారు. వైసిపి పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా ఉన్నవి తొలగించారన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నారన్నారు. విజయవాడ వరద సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరుపై ప్రజలు హర్షిస్తున్నారన్నారు. మహిళల రక్షణ కోసం రాజమండ్రి పరిధిలో షి టీమ్స్ ప్రారంభించాలని ఎస్‌పిని కోరామన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు అత్తి సత్యనారాయణ, చల్లా శంకరరావు, బొమ్మన జయకుమార్, యెనుముల రంగబాబు, బూరా రామచంద్రరావు, తవ్వా రాజా, రొబ్బి శేఖర్, మండవిల్లి శివ, ఇన్నమూరి దీపు, పోలాకి పరమేష్, పిల్లి శ్యామ్, బుడ్డిగ రవి, సతీష్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మన్నే కిషోర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి -దేవరపల్లి

సమైక్యతతో ఒకరికి ఒకరు సహకరించుకుని ముందుకు సాగడం ద్వారా వ్యవస్థ మరింత పురోభివృద్ధి చెందుతుందని బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సురేంద్రకుమార్ అన్నారు. దేవరపల్లి మండలం బ్యాంక్ ఆఫ్ బరోడా యర్నగూడెం శాఖ ఆధ్వర్యాన జిల్లాగ్రామీణాభివద్ధి సంస్థలో విధులు నిర్వహించి విశిష్ట సేవలు అందించి చాగల్లు బదిలీ అయిన దేవరపల్లి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఈడూరి శ్రీనివాస్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్లకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి వారికి సత్కారం చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించడానికి స్వయం ఉపాధితో తమ శక్తి సామర్థ్యాలు నిరూపించుకుని ప్రగతి సాధించే దిశగా తోడ్పాటు అందించే బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలకు ప్రభుత్వ అధికారిగా బాధ్యతల అమలులోనూ లబ్ధిదారుల సంక్షేమానికి వ్యవస్థల సమన్వయానికి ఈడూరి శ్రీనివాస్ చిత్తశుద్ధితో ఆదర్శవంతంగా విశిష్ట సేవలు అందించారని ప్రశంసించారు. సన్మాన గ్రహీతలు కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు రాధామురళి వెంకటరమణ జామయమ్మ రమాదేవి బ్యాంక్ జాయింట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ బ్యాంక్ అధికారులు రామన్ నాగేంద్ర కుమార్ సమీర్ రామకష్ణ రాజశ్రీ పోసిబాబు డ్వాక్రా యానిమేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కోఆర్డినేటర్ల వీడ్కోలు సమావేశం

జాతీయ రహదారిని శుభ్రం చేస్తున్న సిబ్బంది

హైవే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-కడియం

హైవే పరిసరాను పరిశుభ్రంగా ఉంచాలని టోల్ మేనేజర్ కెవివిఎస్‌ఎన్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా కడియం మండలం పొట్టిలంక నుంచి రూరల్ మండలం బొమ్మూరు వరకు జాతీయ రహదారికి ఇరువైపులా గల బస్ షెల్టర్లను హైవే సిబ్బందితో శుక్రవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను హైవే స్థలాల్లో పోయవద్దని తెలిపారు. ఈ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన చేయరాదని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ రహదారిపై అనేక రాష్ట్రాల నుండి పలు వాహనాల్లో ప్రజలు ప్రయాణిస్తారని జాతీయ రహదారికి ఇరువైపులా అపారశుధ్యం ఏర్పడితే ప్రయాణికులు అనారోగ్యానికి గురవుతారని, మన ప్రాంతం మన పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు.

క్విజ్ పోటీలో తపస్విరెడ్డికి తృతీయం

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ వారు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో నిడదవోలు నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థి కుంచాల తపస్వి రెడ్డి తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. మాంట్రియల్ ప్రోటోకాల్ -అడ్వాన్సింగ్ క్లైమేట్ చేంజ్ అనే అంశంపై క్విజ్ పోటీని ఈ నెల 17న ఆన్‌లైన్‌లో నిర్వహించగా తపస్వి రెడ్డి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పున్నారెడ్డి, అకడమిక్ డీన్ మునేశ్వరరావు, ఎఐ నాగేంద్ర, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

సర్టిఫికెట్ అందుకుంటున్న తపస్వి రెడ్డి

ఫ్యాక్టరీ వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు

ఇండస్ట్రియల్ టూర్‌తో సాంకేతిక విజ్ఞానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విద్యార్థులకు తరచూ ఇండస్ట్రియల్, అగ్రికల్చరల్ వంటి టూర్స్ ఏర్పాటు చేసి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు తోడ్పడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సూర్యకాంతం అన్నారు. శుక్రవారం సత్యవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల, 10వ తరగతి విద్యార్థులను స్థానిక చౌదరి స్పిన్నింగ్ ఫ్యాక్టరీకి అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ టూర్‌కు తీసుకు వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యాజమాన్యం తరుపున ప్రశాంత్, హరి విద్యార్థులకు ప్రత్తి గిన్నింగ్ దశ నుంచి స్పిన్నింగ్, వీవింగ్, డయింగ్, ప్యాకింగ్ దశ వరకు అన్ని దశలను ప్రత్యక్షంగా చూపించి, వివరించినట్లు తెలిపారు. హెచ్‌ఆర్ సరిత విద్యార్థులతో ఫ్యాక్టరీ వర్క్ ప్రాసెస్ గురించి, ప్రత్యక్షంగా చూడడం ద్వారా విద్యార్థులకు కలిగిన అనుభవాల గురించి చర్చించారు, విద్యార్థుల సందేహాలను తీర్చారు. ఈ అవకాశం ఇచ్చిన ఫ్యాక్టరీ యాజమాన్యానికి హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ టూర్‌లో పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ (అగ్రికల్చర్) రెడ్డి దివ్య దుర్గ, ఉపాధ్యాయులు పిఎస్‌వి.సత్యనారాయణ, జి.కుమారస్వామి, సిహెచ్.కుశలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నిరంతరం అధ్యయనం అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రస్తుత నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గన్ని భాస్కరావు పిలుపు ఇచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక కంబాల చెరువు హైటెక్ బస్ స్టాండ్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గన్ని భాస్కరావు మాట్లాడుతూ నిరంతరం అధ్యయనం చేయడం, నిత్య విద్యార్థులుగా ఉండడం నేటి యువతీ యువకులు ఆదర్శంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావులు నిరంతరం అధ్యాయం చేస్తూనే తమ మేధస్సును కాపాడుకుంటారని, తెలియని విషయాలు అధ్యయనం చేయడం ద్వారా బుక్స్ చాలా ఉపయోగకరమన్నారు. ఇలాంటి అధ్యయనాల మేధా శక్తి కలిగి ఉంటారని ఆయన అన్నారు. రాజమండ్రిలో విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సులో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విశాలాంధ్ర వందేళ్ల కాలం నుంచి ఈ పుస్తకాల ప్రచురణ జరుగుతోందని తెలిపారు. ఇలాంటి పుస్తకాలను ప్రజలు కొనుగోలు చేసి మరింత అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఈ బుక్ స్టాల్‌లో చరిత్ర, తెలుగు సాహిత్యం, బాల సాహిత్యం, ఆధ్యాత్మికత, సైన్స్ అండ్ టెక్నాలజీ, వివిధ రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలు, ప్రముఖ పుస్తక ప్రచార సంస్థలు ఎమెస్కో, పెంగ్విన్, జైకో, రిమ్, గీతా ప్రెస్, భూమి బుక్ ట్రస్ట్ తదితర ఆంగ్ల తెలుగు ప్రచారణ సంస్థల పుస్తకాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పుస్తకాలపై 10 శాతం తగ్గింపు అవకాశం ఉందని మధు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జట్ల సంఘం అధ్యక్షుడు కె.రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, సప్పా రమణ, టి.నాగేశ్వరరావు పేపర్ మిల్ నాయకులు కె.రామకృష్ణ భద్రరావు, జిఎ.రామారావు , ఆటో యూనియన్ నాయకులు రామచంద్రరావు, సాయి, డిహెచ్‌సిఎస్ సాగర్, విశాలాంధ్ర బుక్ హౌస్ ఇన్‌ఛార్జి రామకృష్ణ పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎకు విరాళం అందజేస్తున్న టిడిపి నాయకులు

వరద బాధితులకు టిడిపి నేతల విరాళం

ప్రజాశక్తి-చాగల్లు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం చాగల్లు మండలం చిక్కాల గ్రామ టిడిపి నాయకులు రూ.ఆరు లక్షల 666ను శుక్రవారం కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావుకు అందజేశారు. సిఎంఆర్‌ఎఫ్ ఫండ్‌కు అందజేయాలని కోరారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఆపదలో న్న వారికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిబాబు నాదల శ్రీరామ్ చౌదరి, వై.అబ్బులు చౌదరి, కె.రామ్మూర్తి, సిహెచ్.పెంటారావు నాయుడు, శ్రీను, కొండేటి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 మండల విజేతలు వీరే

ప్రజాశక్తి-కడియం

కడియం మండల స్థాయి స్వర్ణాంధ్ర-2047 వ్యాసరచన, వక్తృత్వం పోటీలు కడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు మణికుమార్, నాగేశ్వరరావు ప్రారంభించారు. మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు 20 మంది పాల్గొనగా, వక్తృత్వంలో వి.లావణ్య, కడియం సిహెచ్.మణికంత, వీరవరం, వర్షిత్, మురమండ, వ్యాసరచనలో ఎన్.రమ్యశ్రీ, కడియం, కృష్ణచైతన్య, దుళ్ళ, యశ్వంత్, వీరవరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలైన విద్యార్థులు 30వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్‌ఎం టి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ నిర్వహించగా, న్యాయ నిర్ణేతలుగా ఎస్.శ్రీనివాస్, పాల్ శంకరం, ప్రభాకర్ రాజు వ్యవహరించారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న వ్యాన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని లచ్చిపాలెం పంచాయతీ బాపనపల్లి జంక్షన్ సమీపంలో జాతీయ రహదారి 216 పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐరన్ లోడ్‌తో వెళుతున్న వ్యాన్ అదుపుతప్పి హై వోల్టేజ్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం నేలకొరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ వ్యాన్‌ను భారీ యంత్రాల సహాయంతో తొలగించి విద్యుత్తు పునరుద్ధరించారు. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ కు గాయాలయ్యాయి.

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని నందిగంపాడు గ్రామానికి చెందిన కొక్కిరిపాటి లలిత ప్రియ కనిపించడం లేదని ఆమె భర్త ప్రసాద్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆమె ఈ నెల 24వ తేదీ నుంచి ఇంటి నుంచి బయటికి వెళ్లిందని, మరల ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

మెప్మా మార్కెట్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రదర్శన

ప్రజాశక్తి - కాకినాడ

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకు సంబంధించిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను నగరంలో శుక్రవారం ప్రారంభించారు. నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలో ఉన్న ఓల్డ్ మీ సేవా కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను మెప్మా పీడీ ప్రియంవద ప్రారంభించారు. కాకినాడ నగర పాలక సంస్థ, మెప్మా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టిపిఆర్ఒ శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, సూపరింటెండెంట్ సతీష్, సీఓలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఉంటుంది. అర్బన్ మార్కెట్‌ను ప్రజలు సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

శానిటేషన్ నిర్వహణపై అసహనం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

శానిటేషన్ నిర్వహణ లేదని, వీధి దీపాలు వెలగటం లేదని, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణల తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత శాఖ అధికారుల తీరుపై కౌన్సిలర్ల మరియు చైర్మన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు శుక్రవారం చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత 20 అంశాల తో కూడిన అజెండా ను ప్రవేశపెట్టి చర్చించారు. ఇరిగేషన్ ఎలక్ట్రికల్ వైద్యశాఖ అధికారులు సమావేశానికి గైర్హాజరవటంపై వారిపై చర్యలకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో వైస్ చైర్మన్ వేటూరి బోసురాజు రెడ్డి హేమ సుందరి, మేనేజర్ నూకరాజు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బకాయిల విడుదలకు డిమాండ్

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట మండలం విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆగస్టు నెల బకాయి జీతాలు, సమ్మె కాలపు జీతాలు, విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం భోజన విరామ సమయంలో ఎంఇఒ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలిపారు. ఎంటిఎస్, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు, ఎంఆర్‌సి సిబ్బంది, పార్ట్ టైం ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

డిటి, రీ సర్వే డిటిల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ తహశీల్దారుగా టి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొయ్యలగూడెం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకూ పని చేసిన కె.నిరంజన్ కొవ్వూరు బదిలీపై వెళ్లారు. రీ సర్వే డిటిగా ఎం.కమల్ సుందర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొవ్వూరు ఎలక్షన్ డిటిగా పని చేసి సాధారణ బదిలీల్లో భాగంగా చాగల్లు వచ్చారు. ఇప్పటి వరకు పని చేసిన ఆనంద్ కొవ్వూరు బదిలీ అయ్యారు.

ధాన్యం కొనుగోలుపై సమావేశం

ప్రజాశక్తి-చాగల్లు

మండల పరిషత్ కార్యాలయములో శుక్రవారం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై ముందస్తు ప్రణాళిక ఏర్పాటు నిమిత్తం చాగల్లు మండల స్పెషల్ ఆఫీసర్ పి.చంద్ర శేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దారు ఎం.మెరికమ్మ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పి.నిర్మల కుమారి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్ కృష్ణ, సొసైటీ సెక్రెటరీలు, కస్టోడియన్ ఆఫీసర్లయిన గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్రీడలకు 21 మంది విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కడియం

పాఠశాల స్థాయి క్రీడా సమాఖ్య అండర్ 14, 17 విభాగాల్లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో మండపేట మండలం, వెలగతోడు, జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి 21 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కోట్ల లక్ష్మీనారాయణ తెలిపారు. గత రెండు రోజులుగా ఏడిద, రాయవరం హైస్కూల్లో జరిగిన క్రీడా పోటీల్లో వివిధ విభాగాల్లో తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల పీడీ మానుపూడి సహదేవుడును గ్రామ సర్పంచ్ నలమామిడి కృప రాజు, ఎస్ఎంసిచైర్మన్ రెడ్డి సురేష్ ఎంఇఒలు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, ఆలీ, యేసు రాజు, వీరభద్రరావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సాయిబాబా, షఫీర్ పాల్గొన్నారు.

అవస్థలు పడుతున్న విద్యార్థులు

-కాలు జారితే అంతే సంగతులు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శివారు మారుతీనగర్‌లోని రెండు ప్రయివేటు పాఠశాలలకు సరియైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. రెండు పాఠశాలల్లో సుమారు 1500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఆ పాఠశాలలకు వెళ్లే రోడ్డు బురదమయం అవ్వడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత వర్షాలకు రోడ్డు అంత బురద నిండి గోతుల మయంగా మారింది. ఆ రోడ్లో విద్యార్థులు నడిచి వెళ్లేందుకు ఫీట్లు కొడుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు బరువుతో కూడిన పుస్తకాల బ్యాగ్‌లు భుజాన వేసుకుని అస్తవ్యస్త రోడ్డులో నడవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి పాలనలో రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసింది. దీంతో ఆ రోడ్డు నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయింది. దీంతో విద్యార్థులకు మట్టి రోడ్లో బురదలో నడిచే అవస్థలు తప్పడం లేదు. బురద కారణంగా విద్యార్థులు, వాహనదారులు జారి పడిపోయే అవకాశం లేకపోలేదు.

యాజమాన్యాలు చర్యలు చేపట్టాలి

ఆ రోడ్డు నిర్మాణ బాధ్యతలను ప్రయివేటు పాఠశాలకు చెందిన యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు అప్పలకొండ డిమాండ్ చేశారు. వేలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్న ఆయా పాఠశాలల యాజమాన్యాలు కనీసం మట్టిరోడ్డులో గోతులు పూడ్చే ప్రయత్నం చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. ఆ పాఠశాలలకు చెందిన సుమారు 25 బస్సులు, సుమారు 50 ఆటోలలో విద్యార్థులను ఈ మార్గంలో వస్తున్నారని,అటువంటి రోడ్డులో గోతులలో పూడ్చి విద్యార్థులు రాకపోకలకి రక్షణ చేపట్టాల్సిన విద్యాసంస్థలు కాసులు మూట కట్టుకోవడం తప్పా రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గోతుల రోడ్లో పడి విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరిగిన రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

బురదమయం అయిన పాఠశాల రహదారి

కోకనాడ ఛాంబర్ చైర్మన్‌గా బాబు ఎన్నిక

ప్రజాశక్తి - కాకినాడ

156 ఏళ్ల చరిత్ర కలిగిన ది కోకనాడ చాంబర్ కామర్స్ అధ్యక్షుడిగా వివి రాఘవులు (బాబు) ఎన్నికయ్యారు. గురువారం రాత్రి పోర్టు రోడ్డులో ఉన్న కోకనాడ చాంబర్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో బాబు 5వ సారి తిరిగి చైర్మన్‌గా ఎన్నికవ్వగ మిగిలిన 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. బాబు చైర్మన్‌గా సభ్యులుగా ఎకె.విశ్వనాథం, ఎవి.రంగారావు, గాదం మహేష్, పివి.రావు, దంటు భాస్కర్, ఎంఎస్.కుమార్, శ్రీరాం భగవతి, సి.నరసింహారావులు ఎన్నికయ్యారు. అంతకుముందు 2023- 24 వార్షిక సంవత్సరానికి సంబంధించి జమ, ఖర్చులు ఆడిట్ వివరాలు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటిని ఆమోదించారు. అలాగే కాకినాడ పోర్టులో జరిగే ఎగుమతి దిగుమతుల గురించి సభ్యులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాబు మాట్లాడుతూ కాకినాడ పోర్టు సుదీర్ఘమైన చరిత్ర కలిగినదని, ఆ ప్రతిష్టను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని బాబు చెప్పారు. అనంతరం బాబును పుష్పగుచ్ఛాలిచ్చి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి మంగయ్య పంతులు, సిబ్బంది కెఎస్ఆర్ ఫణి, వి.ప్రసాద్, సిహెచ్.సుబ్బారావు, బి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బాబు

ముంపు నీరు దిగేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీట మునిగిన ప్రాంతం నుంచి ముంపు నీరు పోయేందుకు స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వర రావు, టిడిపి నాయకుడు వేగేశ్న భాస్కరరాజు చర్యలు చేపట్టారు. సుంకరపాలెం వైఎస్ఆర్ విగ్రహం నుంచి కుళాయి చెరువు, రవి జూనియర్ కళాశాల ప్రాంతం వరకూ తాత్కాలిక డ్రెయినేజీ ఏర్పాటు చేసి ముంపు నీరు పోయేందుకు శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుంకరపాలెం వర్తక సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

జెసిబితో డ్రెయిన్ పనులు చేపట్టిన నాయకులు

యానాం వార్తలు

శిఖామణికి కవికోకిల పురస్కారం

ప్రజాశక్తి - యానాం

యానాంకు చెందిన సుప్రసిద్ధ కవి, కవిసంధ్య సంపాదకులు డాక్టర్ శిఖామణి గుర్రం జాషువా కవికోకిల పురస్కారానికి ఎంపికయ్యారు. ఏపి ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఎన్‌టిఆర్ జిల్లా యంత్రాంగం ఈ పురస్కారంకు ఎంపిక చేసినట్టు శిఖామణి శుక్రవారం తెలిపారు. గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకుని అవార్డును ప్రకటించా రన్నారు. ఈనెల 28న విజయవాడలో పింగళి వెంకయ్య సమావేశ మందిరం కలెక్టరేట్‌లో జరిగే జాషువా జయంతి సభలో పురస్కారాన్ని ప్రధానం చేయనున్నారు.

సంబంధిత పత్రాలు జత చేయాలి

ప్రజాశక్తి - యానాం

18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు నూతనంగా ఎవరైనా రేషన్ కార్డులో నమోదు చేసుకుంటే ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లను అక్టోబర్ ఒకటో తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆది ద్రావిడ కార్యాలయంలో సమర్పించాలని అసిస్టెంట్ డైరెక్టర్ రేకాడి కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిలకు దీపావళిని పురస్కరించుకుని పుదుచ్చేరి ప్రభుత్వ ఆది ద్రావిడ, షెడ్యూల్ ట్రైబ్ సంక్షేమ శాఖ ద్వారా అందించే దుస్తుల పంపిణీ కోసం ఆయా పత్రాలను అందించాలని ఆయన కోరారు.

రామన్నకోడులో అన్నదానం

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు - రామన్నకోడు గ్రామంలో వినాయక చవితి ముగింపు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పరిసర ప్రాంత నాయకులు, ప్రజలు, యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

వర్షపు నీరులో ఎంపిడిఒ కార్యాలయం

ప్రజాశక్తి - కరప

కరప గ్రామంలో ఎడతెరిపిలేని వర్షం కురవటంతో రోడ్లు, డ్రెయినేజీలు వర్షపు నీరుతో నిండిపోయాయి. శుక్రవారం ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 12:20 వరకూ వర్షం ఏకధాటిగా కురిసింది. దీంతో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వర్షపు నీటితో నిండిపోయింది. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్న ఎంపిడిఒ కార్యాలయంలో ముంపు సమస్యకు పరిష్కారం లభించడం లేదు. కార్యాలయం పునాది రోడ్డు నిర్మాణం కంటే కిందకి ఉండడంతో చుట్టుపక్కల నీరు ఈ కార్యాలయంలోకి ప్రవేశించి వర్షం నీరుతో నిండిపోతుంది. అధికారులు, నాయకులు ఈ సమస్యపై దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

కార్యాలయంలో నీటిని బకెట్లతో తోడుతున్న సిబ్బంది

కార్యాలయ ఆవరణలో వర్షపు నీరు

జెడ్‌పి సిఇఒగా లక్ష్మణరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ (సిఇఓ)గా వివివిఎస్.లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం జడ్‌పిలోని తన చాంబర్‌లో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ఇన్‌ఛార్జ్ సిఇఒ పాఠంశెట్టి నారాయణరావు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలోని గరివిడి క్లస్టర్లో ఎపిడిగా పనిచేస్తూ పదోన్నతిపై సిఇఒగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్లో ఉన్న వివిధ విభాగాల అధిపతులతోనూ, ప్రజా ప్రతినిధులతో జిల్లాపై సమగ్ర విశ్లేషణ సేకరించి ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సిఇఒ లక్ష్మణరావును జడ్‌పి ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.

సిఇఒను అభినందిస్తున్న జడ్‌పి ఉద్యోగులు

బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ

ప్రజాశక్తి - కరప

కరప తహశీల్దార్‌గా నందిపాటి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఇక్కడ పనిచేసిన తహశీల్దార్‌ను వేరే జిల్లాకు బదిలీ చేశారు. దీంతో కాకినాడ రూరల్‌లో పనిచేస్తున్న సత్యనారాయణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా డిటి అనిల్‌కుమార్, ఆర్ఐ మాచర్రావు, కార్యాలయం సిబ్బంది ఆయనకి అభినందలు తెలిపారు.

సంతకం పెడుతున్న తహశీల్దార్

బిఒఎం హౌసింగ్ ఫైనాన్స్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలోని కాకినాడ రామారావు పేటలో హౌసింగ్ ఫైనాన్స్ శాఖను కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు కె.విజయ రామకృష్ణ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో ఇంటి నిర్మాణాలకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఈ బ్రాంచ్ రుణాలకు వినియోగించుకోవాలని కోరారు. జోనల్ మేనేజర్ అరుణ్ వైద్యనాథ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రారంభించి 90 ఏళ్ళు పూర్తయిందని, 91లో అడుగు పెట్టిన సందర్భంగా కాకినాడలో ఇదే తొలి బ్రాంచ్ ప్రారంభమని చెప్పారు. కాకినాడ ప్రజలు ఇంటి రుణాలకు ఉపయోగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.వెంకటేష్, క్రెడై సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారీ వర్షాలకు జనసంచారం లేని మెయిన్ రోడ్డు

పలు చోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి- రామచంద్రపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు శుక్రవారం కొనసాగాయి. శుక్రవారం ఉదయం నుండి ఈదురుగాలతో పాటు భారీ వర్షం కురిసింది. దీంతో పల్ రోడ్లు జలమయం కాగా, జనజీవనం స్తంభించింది. పలుచోట్ల చెట్లు పడిపోయాయి. ఇక భారీ వర్షాలకు ద్రాక్షారామం-యానం రోడ్డు మరింత అధ్వానంగా తయారైంది. **కపిలేశ్వరపురం:** మండలం లోనిఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి పాఠశాలల ఆవరణలు, రహదారుల పైకి వర్షం నీరు ప్రవహించడంతో జలమయంగా మారింది. శుక్రవారం నుంచి విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం సబ్ డివిజన్‌పరిధిలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంఎ షంసీ అధ్యక్షతన శుక్రవారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో పంట కోత ప్రయోగాలు, సిఎల్ఎస్ పిడిఎస్ఎస్ యాప్ మీద శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. అమలాపురం ఉప గణాంక అధికారి ప్రభుదాస్, రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వారు పంట కోత ప్రయోగాలు చేసే విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాల పై వివరంగా చర్చించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి మనోహర్ పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమములో అమలాపురం, అల్లవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం మండలాల వ్యవసాయాధికారులు కె ధర్మ ప్రసాద్, సత్యనారాయణ, శోభ, కుమార్ బాబు, ఎఎస్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఎడిఇగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ఎలక్ట్రికల్ ఎడిఇ గా డి.శ్రీనివాసరావు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ పని చేసిన వీరభద్రరావు కాకినాడకు బదిలీ అయ్యారు.దీంతో ఆయన స్థానంలో ఏలూరు సిటి ఎడిఇ గా పని చేస్తున్న శ్రీనివాసరావు ముమ్మిడివరం బదిలీ పై వచ్చి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. భాధ్యతలు చేపట్టిన ఎడిఇ కి ఎఇ శివాజీ మరియు సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి-ఆలమూరు

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుమ్మిలేరులో ప్రభుత్వ పాఠశాల, సచివాలయ పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్యదర్శి పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ రహదారి 216 విస్తరణ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అభ్యంతరాలు మరియు సున్నితమైన సమస్యలను శాంతియుత వాతావరణంలో పరిష్కరిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని రోడ్డు అభివృద్ధి విస్తరణకు సంబంధించి పాశర్లపూడి గ్రామంలో చింతాలమ్మ గుడి, వంతెన, ప్రాంతాలలో రోడ్డు అభివద్ధి, విస్తరణకు ఎంపిక చేసిన ప్రదేశాలను అధికారులు స్థానిక ప్రజానీకంతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

మోడరన్ జిఆర్‌సి జూనియర్ కాలేజీలో బైపిసి సెకండ్ ఇయర్ చదువుతున్న ఎన్ఎస్ ఆర్ఎస్.సాయిదేవి ఖో-ఖో ఆటలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జివి.రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సాయిదేవిని అధినేత జివి.రావు, ప్రిన్సిపల్ సిహెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినంది ంచారు. రాష్ట్రస్థాయి బాస్కెట్ పోటీలకు మోడ రన్ హైస్కూల్ విద్యార్థులు కె.హర్ష, జి.రామ దుర్గ ప్రసాద్, ఐ.చైతన్య వాలిబాల్ నందు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యారని జివి.రావు వివరించారు. విద్యార్థులను అధినేత జివి.రావు, అకడమిక్ డైరెక్టర్స్ ఆర్.వీర్రాజు చౌదరి, ఆర్.ఉమాదేవి తదితరులు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు 'ఆదిత్య' విద్యార్థులు..

అమలాపురం: నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడ పోటీల్లో ఆదిత్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉప్పలగుప్తం మండల గొల్లవిల్లి జెడ్‌పిహెచ్ఎస్‌లో నియోజక వర్గ స్థాయి లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్ లో స్థానిక ఆదిత్య పాఠశాల కామన గరువు విద్యార్థులు వివిధ క్రీడల విభాగం లో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హతను సాధించారు. ఎంపికైన విద్యార్థులందర్నీ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి , డైరెక్టర్ శతి రెడ్డి , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చలపతి రావు, పాఠశాల ప్రిన్సిపల్ బి. రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ జి.లక్ష్మిసుధ, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

దస్తావేజులు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామ కాపురస్థులు మల్లిడి లక్ష్మి శ్రీ W/o. మల్లిడి లక్ష్మణ రెడ్డి (లేటు) సదరు జిల్లా అనపర్తి గ్రామ పరిధిలో రీ సర్వే నంబర్‌లు 291ు లో 10.82సెంట్లు రీ సర్వే నంబరు 305లో 8.45లో మొత్తం 19-27 సెంట్లులో జాయింటు య. 1-20 ట్లులో య. 0-60 ట్లు 0-13 సెంట్లలో జాయింటు తూర్పువైపు చ॥గ॥ 242లు భూమికి చెందిన దస్తావేజు నంబరు 688/2003 దస్తావేజు డిటో సర్వే నంబర్, డిటో భూమి పడమర వైపు చ॥గ॥ 321.17 లు భూమికి చెందిన 689/2003 నంబరు గల దస్తావేజులు ఖాళీ స్థలం, ఇంటి దస్తావేజు రెండూ అనపర్తి గ్రామ పరిధిలో జిరాక్స్ తీయించు నిమిత్తం తీసుకొని వెళ్ళుచుండగా మార్గమధ్యములో పడిపోయినవి. కావున దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు దయచేసి తెలియ జేయగలరు.

మల్లిడి లక్ష్మి శ్రీ, W/o. లక్ష్మణ రెడ్డి (లేటు)
అనపర్తి, మొబైల్ నంబర్ 9449441194

In the Court of the Junior Civil Judge, Alamuru
O.S. 109/2020

Between:
గండుమళ్ళ అన్నపూర్ణ -వాది
AND
దండి శ్రీనివాసరావు -ప్రతివాది

పై నెంబరు O.S. No. 109/2020 గ్రంధములో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావాను దాఖలు చేయగా సదరు కోర్టు వారు అనేక పర్యాయములు దావా సమన్లు మీకు కోర్టు నుండి పంపగా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారని, అందుపై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు **దివి. 29-10-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో దాఖలు చేయగలరు. లేని యెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా ఉత్తర్వులు చేయగలరు.

ఆలమూరు
27-9-2024
R.LAXMI DEVI
B.MAHESWARA RAO
Advocates, Alamuru

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 933/2023

Between:
Padmanabhuni Lakshmi Pratusha ...Plaintiff
AND
Yarra Siva Kumar, S/o. late Bhaskara Rao, Hindu, aged 45 years, Business, D.No. 1-88, Chakalipeta, Panchayathi Street, Hukumpeta, Rajamahendravaram Rural, E.G.Dt., ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
20-9-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.524/2023

Between
Devara Satish (Petitioner being minor Rep by its guardian next friend, mother i.e..devara durga@ Durga Bhavani) ...Petitioner
And
Chavali Visweswarao and other ...Respondents
R1. Chavali Visweswarao S/o.Subramaniya sarma, Age 50 years, Male Hindu Driver Cum Owner of Marutiwagonr Car Bearing No.AP-05-DA-4846, R/o. DNo.15-11-5B,Rangayyanaidu Street Satyaprasanna Nagar, Kakinada, Kakinada District. 1st respondent

పై నంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **కె.కనకలింగేశ్వరరావు**
27-09-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 374/2023 in O.S. No. 933/2023

Between:
Padmanabhuni Lakshmi Pratusha ...Petitioner/ Plaintiff
AND
Yarra Siva Kumar, S/o. late Bhaskara Rao, Hindu, aged 45 years, Business, D.No. 1-88, Chakalipeta, Panchayathi Street, Hukumpeta, Rajamahendravaram Rural, E.G.Dt., ...Respondent/ Defendant

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
20-9-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.
M.V.O.P. No. 58/2022

Between:
1. Neelam B.S.Srinivasa Rao ...Petitioner
AND
1. Sri. A.Satyanarayana and Others ...Respondents

Notice to 2nd Respondent
2nd Respondent:
Katta Nageswara Rao, S/o. Dharma Reddy, Male, Hindu, Owner of Bus bearing No. AP 28 TD 1845, R/o. EWS 15-28-11, Road No.2, KPHB Colony, Kukatpally, Bala Nagar, R.R.Dt., Telangana.

In the above matter you are the 1st Respondents and for your appearance the case was posted to **08-10-2024.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court **at 10.30 A.M.** Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)
KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
E.G.Dist., A.P.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 8/2024
O.S. No. 282/2019

Between:
తాడి వీర్రాజు, తండ్రి: బుచ్చిరాజు, నివాసము: డోర్ నెం. 3-82/3, సా॥ పెద్దేవం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా. ...DHR/పిటీషనరు
మరియు
నంబూరి చలపతిరావు, తండ్రి: తెలియదు, డోర్ నెం. 3-31, నివాసము: పెద్దేవం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా. ...JDR/రెస్పాండెంటు

పై నెంబరు ఈ.పి. నెం. 8/2024 వేలం గ్రంథము నందు JDR/రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 16-10-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 16-10-2024

స్థలం: కొవ్వూరు **బీరా శాంతారామ్**
తేది:20-9-24 అడ్వకేట్, రాజమండ్రి